# నిష్పక్షపాతానికి సంబంధించిన నోటీసు

Washington State Board of Health (వాషింగ్టన్ స్టేట్ బోర్డ్ ఆఫ్ హెల్త్) (బోర్డ్) అనేది నిష్పక్షపాతంగా వ్యవహరించడానికి సంబంధించి వర్తించే సమాఖ్య మరియు రాష్ట్ర పౌర హక్కుల చట్టాలను పాటిస్తుంది. జాతి, రంగు, మత విశ్వాసం, జాతీయ మూలం, పౌరసత్వం లేదా ఇమిగ్రేషన్ స్థితి, వయస్సు, వైకల్యం, లింగం, లింగ వ్యక్తీకరణ మరియు గుర్తింపు, లైంగిక ధోరణి, వైవాహిక స్థితి, కుటుంబ స్థితి, మతం, గౌరవప్రదంగా పదవీ విరమణ చేసిన సైనిక అధికారి లేదా సైనిక హోదా లేదా వైకల్యం ఉన్న వ్యక్తి శిక్షణ పొందిన డాగ్ గైడ్ లేదా సర్వీస్ జంతువు ఉపయోగించడం లాంటి వాటినిబట్టి మేము ఏ వ్యక్తి మీద వివక్ష చూపించము లేదా వారిని మినహాయించము.

## అందుబాటులో ఉండడం

మా కార్యక్రమాలు, సేవలు, సమావేశాలు మరియు కార్యకలాపాలు సహేతుకమైన విధంగా అందుబాటులో ఉండేలా చేయమని మీరు కోరవచ్చు. Washington State Board of Health (బోర్డ్):

- మేము మీతో సమర్థవంతంగా కమ్యూనికేట్ చేయడానికి వీలుగా వైకల్యం ఉన్నవాళ్లకు ఇలాంటి ఉచిత ఉపకరణాలు, సేవలు అందిస్తుంది:
  - అర్హత కలిగిన సంజ్ఞా భాషా ఇంటర్‌ప్రెటర్లు
  - ఇతర ఫార్మాట్ (పెద్ద అచ్చు, ఆడియో, యాక్సెస్ చేయగల ఎలక్ట్రానిక్ ఫార్మాట్‌లు లేదా ఇతర ఫార్మాట్‌లు) లో రాతపూర్వక సమాచారం
- వారి ప్రాథమిక భాష ఇంగ్లీషు కానివాళ్ల కోసం ఇలాంటి ఉచిత భాషా సేవలు అందిస్తుంది:
  - అర్హత కలిగిన ఇంటర్‌ప్రెటర్లు
  - మీ భాషలో రాయబడిన సమాచారం

మీకు ఈ సేవలు అవసరమైతే, (360)-236-4110 కి కాల్ చేయండి లేదా wsboh@sboh.wa.gov కి ఇమెయిల్ చేయండి

## అందుబాటులో ఉండడం మరియు Americans with Disabilities Act (ADA)

వాషింగ్టన్ స్టేట్ బోర్డ్ ఆఫ్ హెల్త్ (బోర్డ్) అనేది వైకల్యాలు ఉన్నవాళ్లకు అందుబాటులో ఉండే సమాచారం మరియు సేవలు అందించడానికి కట్టుబడి ఉంది. మేము సముచితమైన వసతి అందిస్తాము మరియు అన్ని సంబంధిత రాష్ట్ర మరియు సమాఖ్య చట్టాలకు అనుగుణంగా, వ్యక్తుల సామర్థ్యంతో సంబంధం లేకుండా, మా సమావేశాలు, ప్రోగ్రామ్‌లు మరియు కార్యకలాపాలన్నీ ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉంచడం కోసం కృషి చేస్తాము.

మా ఏజెన్సీ, వెబ్‌సైట్ మరియు ఆన్‌లైన్ సేవలన్నీ కూడా Americans with Disabilities (ADA, వైకల్యాలు కలిగిన అమెరికన్ల) ప్రమాణాలను, Rehabilitation Act of 1973 (1973 నాటి పునరావాస చట్టం), Washington State Policy 188 (వాషింగ్టన్ స్టేట్ పాలసీ 188) కు చెందిన సెక్షన్ 508 మరియు Web Content Accessibility Guidelines (WCAG, వెబ్ కంటెంట్ యాక్సెసిబిలిటీ మార్గదర్శకాలు) 2.0, లెవల్ AA ని అనుసరిస్తాయి. ఇవి అమలు అయ్యేలా చూడడానికి మేము క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తాము మరియు మా యూజర్లకు అదనపు సహాయం అవసరమైతే లేదా అందుబాటును మెరుగుపర్చడానికి సంబంధించి ఎదురయ్యే సమస్యల గురించి మాకు తెలియజేయాలనుకుంటే, అభ్యర్థనను సమర్పించాల్సిందిగా మేము వారిని ఆహ్వానిస్తాము.

వైకల్యం ఉన్నవాళ్లతో సహా, మా ఏజెన్సీ వెబ్‌సైట్‌ను సందర్శించేవాళ్లందరికీ యాక్సెస్ అందించాలనే లక్ష్యానికి మేము కట్టుబడి ఉన్నాము. వైకల్యం కారణంగా, మీరు మా వెబ్‌సైట్‌లోని సమాచారాన్ని చూడలేకపోతే, సమాచారం అందుబాటులో ఉండడం గురించి మీకు ప్రశ్నలు ఉంటే లేదా ఈ వెబ్‌సైట్‌లో సమాచారాన్ని చూసే విషయంలో సమస్యల గురించి మాకు నివేదించాలనుకుంటే, దయచేసి (360) 236-4110 కి కాల్ చేయండి లేదా wsboh@sboh.wa.gov కి ఇమెయిల్ చేసి మీ మెసేజ్‌లో క్రింది వివరాలు పేర్కొనండి:

- యాక్సెస్‌కు సంబంధించి ఎలాంటి అవసరాలు ఉన్నాయి

- మీరు యాక్సెస్ చేయాలనుకుంటున్న కంటెంట్ URL (వెబ్ చిరునామా)
- మీ కాంటాక్ట్ సమాచారం

మీరు అభ్యర్థించిన సమాచారాన్ని మీకు అందించడం కోసం మరియు చట్టాలను అమలుచేయడానికి సంబంధించి మా వెబ్‌సైట్‌లో ఉన్న ఏవైనా సమస్యలను సరిచేయడం కోసం మేము శతవిధాలా ప్రయత్నిస్తాం.

## మా ADA కోఆర్డినేటర్‌ను సంప్రదించండి

కమ్యూనికేషన్స్ మేనేజర్
Washington State Board of Health
(360) 236-4110
wsboh@sboh.wa.gov
TTY యూజర్లు 711 కి కాల్ చేయవచ్చు

## ADA-సంబంధిత ఫిర్యాదు లేదా ఆందోళనను ఫైల్ చేయండి

వివక్షకు సంబంధించిన ఆరోపణల గురించిన ప్రశ్నలకు జవాబివ్వడానికి మరియు ఫిర్యాదులను పరిష్కరించడానికి క్రింది కార్యాలయం ఏర్పాటు చేయబడింది. ఈ సేవలు అందించడంలో వాషింగ్టన్ స్టేట్ బోర్డ్ ఆఫ్ హెల్త్ (బోర్డ్) విఫలమైందని లేదా జాతి, రంగు, మత విశ్వాసం, జాతీయ మూలం, పౌరసత్వం లేదా ఇమిగ్రేషన్ స్థితి, వయస్సు, వైకల్యం, లింగం, లింగ వ్యక్తీకరణ మరియు గుర్తింపు, లైంగిక ధోరణి, వైవాహిక స్థితి, కుటుంబ స్థితి, మతం, గౌరవప్రదంగా పదవీ విరమణ చేసిన సైనిక అధికారి లేదా సైనిక హోదా లేదా వైకల్యం ఉన్న వ్యక్తి శిక్షణ పొందిన డాగ్ గైడ్ లేదా సర్వీస్ జంతువు ఉపయోగించడంలాంటి కారణాలనుబట్టి మరో రూపంలో వివక్ష చూపించిందని మీరు భావిస్తే, మీరు మీ ఆందోళనను వీరికి తెలియజేయవచ్చు:

Washington State Department of Health
Office of Civil Rights, Equity and Social Justice
Attn: Title VI Coordinator
PO Box 47890 Olympia, WA 98504-47890
Civil.Rights@doh.wa.gov

వివక్ష ఆరోపణలకు సంబంధించిన ఫిర్యాదును మీరు వ్యక్తిగతంగా లేదా మెయిల్, ఫ్యాక్స్ లేదా ఇమెయిల్ ద్వారా ఇవ్వవచ్చు.

https://ocrportal.hhs.gov/ocr/portal/lobby.jsf లో (ఇంగ్లీషులో) అందుబాటులో ఉన్న Office for Civil Rights కంప్లైంట్ పోర్టల్ ద్వారా ఎలక్ట్రానిక్ పద్ధతిలో, U.S. Department of Health and Human Services, Office for Civil Rights (యు.ఎస్. డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెల్త్ అండ్ హ్యూమన్ సర్వీసెస్, ఆఫీస్ ఫర్ సివిల్ రైట్స్) వారికి మీరు ఒక పౌర హక్కుల ఫిర్యాదు కూడా ఫైల్ చేయవచ్చు, లేదా మెయిల్ లేదా ఫోన్ ద్వారా వీరికి తెలియజేయవచ్చు:

U.S. Department of Health and Human Services
200 Independence Avenue, SW
Room 509F, HHH Building
Washington, D.C. 20201
1-800-368-1019, 800-537-7697 (TDD) (భాషా సహాయం అందించబడుతుంది)

ఫిర్యాదు ఫారమ్‌లు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి http://www.hhs.gov/ocr/office/file/index.html (ఇంగ్లీషులో).

### సంబంధిత లింక్‌లు:

గోప్యతా విధానం (ఇంగ్లీషులో; స్పానిష్‌లో)

Americans with Disabilities Act (ఇంగ్లీషులో; స్పానిష్‌లో) క్రింద నోటీసు